క్లుప్తంగా

ఉపాధ్యాయురాలికి సన్మానం


సుధారాణిని సన్మానిస్తున్న టీచర్లు

సి.బెళగల్: మండలంలోని ముడుమాల గ్రామ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తూ, పీఎస్ హెచ్‌ఎంగా పదోన్నతిపై బదిలీ అయిన ఉపాధ్యాయిని సుధారాణి ఘన సన్మానం పొందారు. ఈమె పదోన్నతిపై దేవనకొండ మండలం ఎంపీపీఎస్ గుండ్లకొండ పీఎస్ హెచ్‌ఎంగా బదిలీ అయ్యారు. దీంతో మంగళవారం గ్రామస్తులు, టీచర్లు, విద్యార్థులు సన్మాన కార్యక్రమం నిర్వహించి ఆమెకు పూలు చల్లుతూ స్వాగతం పలికారు. శాలువాలు, పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. వీడ్కోలులో భాగంగా గ్రామంలో డ్రమ్స్‌తో ఊరేగింపు నిర్వహించారు. గ్రామస్తులు, టీచర్లు పాల్గొన్నారు.

ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు



కర్నూలు(రూరల్): నగర శివారులోని వెంకాయపల్లెలో వెలసిన ఎల్లమ్మకు మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వేకువజాము నుంచే అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూకట్టారు. అమ్మవారికి కుంకుమార్చన, ఆకుపూజ చేశారు. నియమ నిష్టలతో తయారుచేసిన గుగ్గిళ్లు, పిండి వంటలను బంతిపూలతో అలంకరించిన మట్టి కుండలలో అమ్మవారికి సమర్పించారు. కొత్త దంపతులు, మహిళలు నాగుల కట్ట వద్ద పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సూదర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.

వైఎస్సార్‌సీపీ శ్రేణుల ఔదార్యం


బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

సి.బెళగల్: గత శుక్రవారం వినాయక నిమజ్జన వేడుకలలో జరిగిన విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన యువకుడు చందు కుటుంబానికి ఆర్థిక సాయం అందించి మండల వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఔదార్యం చాటుకున్నారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి అధ్యక్షతన ఆయా గ్రామాలకు చెందిన నేతలతో సమావేశం జరిగింది. అనంతరం విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన యువకుడి ఇంటికి వెళ్లి ఆ కుటుంబసభ్యులను పరామర్శించారు. మృతుడి తండ్రి దుర్గయ్యకు ఆర్థిక సాయం అందజేశారు. పార్టీ మండల నాయకులు ఉన్నారు.

గోడౌన్ల తనిఖీ



గోడౌన్‌ను తనిఖీ చేస్తున్న హౌసింగ్ పీడీ చిరంజీవి

కోడుమూరు రూరల్: కోడుమూరులోని హౌసింగ్ శాఖకు సంబంధించిన గోడౌన్లను హౌసింగ్ పీడీ చిరంజీవి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీడీ గోడౌన్లలో నిల్వ వున్న ఐరన్, సిమెంట్ బస్తాలను పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైనప్పటికీ లబ్ధిదారులకు సకాలంలో పంపిణీ చేయకపోవడంతో సుమారు 343 బస్తాల సిమెంట్ గడ్డకట్టిన వైనాన్ని పరిశీలించిన పీడీ హౌసింగ్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్ డీఈఈ భూపతి క్రిష్టారావు, ఏఈ లాల్ క్రిష్ణయ్య, సిబ్బంది ఉన్నారు.

వ్యాధులపై అప్రమత్తం చేయండి

సి.బెళగల్: సీజనల్ వ్యాధుల పట్ల గ్రామాల్లోని ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా మలేరియా అధికారి (డీఎంఓ) డాక్టర్ నూకరాజు అన్నారు. మండల పరిధిలోని పోలకల్ గ్రామ పీహెచ్‌సీలో మంగళవారం డాక్టర్ అనీస్ ఆధ్వర్యంలో ఆశా డే సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమానికి డాక్టర్ నూకరాజు హాజరై సీజన్ వ్యాధుల వ్యాప్తి, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వైద్య సిబ్బంది చేట్టాల్సిన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ప్రజలకు రెగ్యులర్‌గా నిర్వహించే వైద్యపరీక్షల గురించి సిబ్బందికి సూచనలు చేశారు. హెల్త్ సూపర్‌వైజర్ ఖాజామియ్యా, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు ఉన్నారు.

మృతుడి ఆచూకీ లభ్యం


ఆర్.మద్దిలేటి (ఫైల్)

పాణ్యం: మండల పరిధిలోని శాంతిరామ్ ఆసుపత్రి వద్ద సోమవారం రోడ్డు దాటుతున్న సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన విషయం తెలిసిందే. మృతదేహం వద్ద లభించిన ఆధార్ కార్డు ఆధారంగా మృతుడు పాములపాడు మండలం, కృష్ణారావుపేట గ్రామానికి చెందిన ఆర్. మద్దిలేటి (49)గా గుర్తించినట్లు ఎస్ఐ నరేంద్రకుమార్ తెలిపారు. కేసీ కెనాల్ లస్కర్‌గా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఇంట్లో వారికి నంద్యాలకు వెళ్తున్నానని చెప్పి వచ్చారని, శాంతిరామ్ ఆసుపత్రి వద్ద రోడ్డు దాటే సమయంలో ఈ దుర్ఘటన జరిగిందని ఎస్ఐ వివరించారు. మృతుడికి భార్య సరస్వతి, ఇద్దరు కుమార్తెలు, ఒక కొడుకు ఉన్నారు.



గార్గేయపురంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ ఆదిమూలపు సతీష్, సి.బెళగల్‌లో నివాళులర్పిస్తున్న మండల నాయకులు

సంక్షేమ ప్రదాత వైఎస్సార్

కోడుమూరు రూరల్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ, రుణమాఫీ, జలయజ్ఞం వంటి సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మంగళవారం గూడూరులో వైఎస్సార్‌సీపీ మండల, పట్టణ అధ్యక్షులు రామాంజనేయులు, ఆబేలు ఆధ్వర్యంలో స్థానిక వైఎస్సార్ విగ్రహానికి నాయకులు, అభిమానులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల పెన్నిధి వైఎస్సార్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని ప్రజల్లో చెరగని ముద్ర వేశాయన్నారు. మున్సిపల్ చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్లు పీఎస్ అస్లాం, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్.వెంకటేశ్వర్లు, నాయకులు క్రిష్టారెడ్డి, కుమార్, విజయుడు, నందకిశోర్, ఎల్లారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, భాస్కరరెడ్డి,


గూడూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆదిమూలపు సతీష్ తదితరులు

మహేశ్వరరెడ్డి, హబీబ్, గంగాధర్, దివాకర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, రఘురాంరెడ్డి, సత్యాలు, ప్రతాప్, అంజి, మద్దిలేటి, మధు తదితరులు పాల్గొన్నారు.

- వెంకటగిరిలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు స్థానిక వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు.


కోడుమూరులో నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు రఘునాథ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు

- కోడుమూరులో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు రఘునాథ్‌రెడ్డి, క్రిష్టారెడ్డి, మాదులు, ప్రవీణ్‌కుమార్, స్థానిక నాయకులతో కలిసి వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక నాయకులు రవికుమార్‌రెడ్డి, మల్లారెడ్డి, రవి, శివరాముడు, జగదీష్, లింగన్న, రాఘవేంద్ర, కర్ణ, లింగమయ్య, లింగమూర్తి, విష్ణు, పరమేష్, వీరన్న, ప్రసాద్‌రెడ్డి, వెంకట్రావు, శ్యామ్, సురేష్, ఆనంద్, శ్రీకాంత్, నాగప్ప, మహేంద్ర, దొర తదితరులు పాల్గొన్నారు.

నాయకులు వెంకటశివుడు, మహేశ్వరరెడ్డి, చిన్న గిడ్డయ్య, వై.గిరిబాబు, మద్దిలేటి, గిరిబాబు, శివ, మాదులు, రామక్రిష్ణ, మహేష్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

సి.బెళగల్: రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి నిలిచారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్ విగ్రహానికి అభిమానులు, పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. దివంగత నేత డాక్టర్ వైఎస్సార్ మనసున్న మారాజు అని, పేదల అభ్యున్నతికై అహర్నిశలు కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. వైఎస్సార్ స్ఫూర్తితో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశారన్నారు. నాయకులు మద్దిలేటి, వెంకటేష్, గోపాల్, రామకృష్ణ, సీబీ తులసిరెడ్డి, నరసింహుడు, హరున్, మల్లికార్జున, ఎస్ఎం బాషా, సర్పంచ్ పాండురంగన్న, దస్తగిరి, సీబీ గోవిందరెడ్డి, నాగేశ్వరరెడ్డి, శంకర్‌రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, పులిరాజు, రఘురెడ్డి, చిన్న కొండయ్య, లింగేష్, శ్రీనివాసరెడ్డి, ప్రకాష్ ఆచారి, రంగారెడ్డి, నాగేష్, లచ్చప్ప పాల్గొన్నారు.

- కర్నూలు(రూరల్): మండల పరిధిలోని గార్గేయపురంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పి.మోహన్ బాబు ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. పార్టీ కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ వైఎస్సార్ విగ్రహానికి పాలభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ డి.వెంకటేశ్వరమ్మ, జెడ్పీటీసీ మౌలాలి, వైస్ ఎంపీపీ నెహమ్యా, నాయకులు ఆర్.ఏసేపు, వినయ్‌కుమార్ రెడ్డి, వెంకటేష్, వెంకటేశ్వరరెడ్డి, రామక్రిష్ణ యాదవ్, డి.వాసు, సురేష్, వెంకటేష్, సంపత్, విద్యాసాగర్, దస్తగిరి, అనిల్‌బాషా, మద్దిలేటి, రామరాజు, కోటిరెడ్డి, బజారి, అజిమూల్లా, మల్లె శివుడు, సలీం తదితరులు పాల్గొన్నారు.


ఓర్వకల్లులో..


గడివేముల: నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు


బిలకలగూడూరు గ్రామంలో..


పాణ్యంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పేదల గుండెల్లో చెరగని ముద్ర వైఎస్సార్

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా పాణ్యం నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్సార్ విగ్రహాలకు నేతలు, కార్యకర్తలు, ప్రజలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ, జలయజ్ఞం వంటి పథకాలతో రైతు బాంధవుడిగా నిలిచారని, ఆరోగ్యశ్రీ, 108, 104, ఫీజురీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలతో పేదల గుండెల్లో చెరగని ముద్ర వేశారని తెలిపారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిన మహనీయుడని, ఆయన వారసత్వాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.

- పాణ్యం: మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సద్దల సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలతో తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని తెలిపారు. ముఖ్యంగా జలయజ్ఞంతో పొలాలకు నీరందించి సస్యశ్యామలం చేశారన్నారు. ఉచిత విద్యుత్, పెట్టుబడి సాయం అందించి రైతులకు భరోసా కల్పించారని తెలిపారు. పార్టీ పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు రామలక్ష్మయ్య, నాయకులు కరుణాకర్‌రెడ్డి, చాంద్‌బాషా, నాగేంద్ర, సుధాకర్, జాకీర్, టైలర్ బాషా, వెంకటసుబ్బయ్య, ఆటోమాబు, బొజ్జన్న, స్వామి, బాబి, రాజు, ఎల్లకిట్టు, యల్లక్రిష్ణయ్య పాల్గొన్నారు. అలాగే తమ్మరాజుపల్లెలో వైఎస్సార్ జగన్ యూత్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు.
- కల్లూరు మండలం పెద్దటేకూర్‌లో వైఎస్సార్‌సీపీ నాయకుడు హనుమంతురెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ప్రజలకు అన్నదానం చేశారు. నాయకులు శ్రీధర్‌రెడ్డి, రామక్రిష్టారెడ్డి, కేశవరెడ్డి, అశోక్‌రెడ్డి, రమణ, మద్దిలేటి, నవాజ్, మహేశ్వరెడ్డి, మహేష్ పాల్గొన్నారు.



పాణ్యం: వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి, పాణ్యం: అన్నదానం చేస్తున్న కాటసాని

- ఓర్వకల్లు: సంక్షేమ పథకాలతో వైఎస్సార్ పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఎంపీపీ తిప్పన్న, జెడ్పీటీసీ సభ్యుడు రంగనాథ్‌గౌడు అన్నారు. ఓర్వకల్లు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు కొరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. ప్రభుత్వాలు మారినా ఆ మహనీయుడు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు నేటికీ అందరి మదిలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లిఖార్జున రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు వెంగన్న, శంకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, తోట కృష్ణారెడ్డి, తోట చంద్రశేఖర్‌రెడ్డి, నాగలింగేశ్వరరెడ్డి, సుంకిరెడ్డి, హనుమంతరెడ్డి, వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగం నాయకులు శివకృష్ణారెడ్డి, ప్రభు, అనిల్, అబ్రహాం, సింగిల్ విండో మాజీ చైర్మన్లు నాగతిరుపాలు, బి.చంద్రశేఖర్‌రెడ్డి, కొమరోలి క్రిష్ణపార్, వార్డు సభ్యులు అల్లస్వామి(జగన్), రాజేష్ పాల్గొన్నారు.


తమ్మరాజుపల్లెలో..

- గడివేముల: మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ సభ్యుడు మహేశ్వరరెడ్డి, నాయకులు దేశం నాగేశ్వరరెడ్డి, నంద్యాల వెంకటేశ్వర్లు, సీవీ రమణయ్య, రసూల్ పాల్గొన్నారు. అలాగే బూజునూరు గ్రామంలో రఘుమాధవరెడ్డి, బిలకలగూడూరు గ్రామంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు పోగుల చంద్రశేఖరరెడ్డి, గని గ్రామంలో ఎంపీపీ నాగమద్దమ్మ, గని ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. ఎల్‌కే తండా గ్రామంలో వైస్ ఎంపీపీ కాలునాయక్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు. దుర్వేశి గ్రామంలో సర్పంచ్ మండ్ల మమత పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

కోడుమూరు రూరల్: విద్యారంగ సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సాయి ఉదయ్ విమర్శించారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు ఈ నెల 6న విజయవాడలో జరగనున్న మహాధర్నాకు సంబంధించి కరపత్రాలను మంగళవారం గూడూరులో ఎస్ఎఫ్ఐ నాయకులు విడుదల చేశారు.

ఈ సందర్భంగా సాయి ఉదయ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి 15 నెలలు దాటినా విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. సంక్షేమ వసతి గృహాలు శిథిలావస్థకు చేరినా పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరారు. స్థానిక ఎస్ఎఫ్ఐ నాయకులు మధు, శేఖర్, రాఘవగౌడ్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలను విడుదల చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

వివాహిత అదృశ్యం

కర్నూలు (రూరల్): కర్నూలు మండల పరిధిలోని పూడూరు గ్రామానికి చెందిన వివాహిత (23) అదృశ్యమైంది. ఈమె గత కొంతకాలంగా భర్తతో విభేదాల కారణంగా కర్నూలు నగరంలోని ఓ లేడీస్ హాస్టల్‌లో వంట మనిషిగా పనిచేస్తూ నెలలో ఒకసారి స్వగ్రామానికి వెళ్లి వచ్చేవారు. అలంపూరు మండలం నంగనాయి గ్రామం ఆమె భర్త స్వగ్రామం. ఈ క్రమంలో ఈ నెల 31వ తేదీన హాస్టల్ నుంచి సెలవు తీసుకుని పూడూరుకు వెళ్లింది. బట్టలు శుభ్రపరుచుకునేందుకు కేసీ కెనాల్‌కు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లి తర్వాత అదృశ్యమయ్యింది. గత రెండు రోజులుగా తమ కుమార్తె జాడ లేదని తండ్రి బోరెల్లి మంగళవారం తాలూకా అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బురద చల్లడం టీడీపీ నేతలకు అలవాటే


కాటసాని రాంభూపాల్‌రెడ్డి

పాణ్యం: గ్రావెల్ తరలించే వారి నుంచి నగదు వసూలు చేయడం కూటమి పాలనలోనే చూస్తున్నామని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాల అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు నన్ను స్థలాలు కబ్జా చేశాడని ఆరోపించారు. ఏడాదిన్నర నుంచి అధికారంలో ఉన్నా ఎందుకు ఆధారాలు చూపలేకపోతున్నారు? గ్రావెల్ తరలించే వారి దగ్గర నుంచి డబ్బులు వసూలు చేస్తున్నది ఎవరు?౹౹ అని ప్రశ్నించారు. ముజాఫర్‌నగర్‌లోని సుఖీభవ ఆసుపత్రి ఎదుట ఉన్న స్థలం తనదేనని, దానిని తిరిగి ఇచ్చేస్తే అక్కడ షాపులు వేసి వచ్చే ఆదాయాన్ని తమ వారికే ఇస్తానని స్పష్టం చేశారు. అలాగే మసీదు నిర్మాణం చేస్తున్న భూమిని కూడా కబ్జా చేశారని ఆరోపణలు చేయడం దారుణమని ఆయన వ్యాఖ్యానించారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం అప్పట్లోనే తన దగ్గరున్న 3 ఎకరాల 15 సెంట్ల భూమిని ఇచ్చానని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మసీదు నిర్మాణం జరుగుతోందని చెప్పారు. తాము అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశామని గుర్తు చేశారు. ఓట్ల కోసం ఇచ్చే హామీలను నమ్మి ప్రజలు మోసపోకూడదని, ఎవరు నిజంగా కష్టపడుతున్నారో గుర్తించి ఆదరించాలని పిలుపునిచ్చారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఎవరికీ అన్యాయం జరగనివ్వమని, త్వరలోనే ప్రతి వార్డు, గ్రామానికి వెళ్లి కార్యకర్తలతో భేటీ అవుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.

టీకాలు తప్పక వేయాలి


మాట్లాడుతున్న జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ నాగప్రసాద్ బాబు

కోడుమూరు రూరల్: గర్భిణులు, పిల్లలకు టీకాలను తప్పక వేయాలని జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ నాగప్రసాద్ బాబు వైద్య సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం మండలంలోని లద్దగిరి పీహెచ్‌సీలో వైద్య సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గర్భిణులను గుర్తించి 12 వారాలలోపు ఆర్‌సీహెచ్ పోర్టల్‌లో నమోదు చేయించి వారికి అవసరమైన వైద్య సేవలందించాలన్నారు. గర్భవతులకు, చిన్న పిల్లలకు అవసరమైన అన్ని రకాల టీకాలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి బుధ, శనివారాల్లో తప్పకుండా వ్యాధినిరోధక టీకాల కార్యక్రమం చేపట్టి టీకాలు వేయాలని సిబ్బందికి సూచించారు. పీహెచ్‌సీ వైద్యాధికారులు భాస్కర్, జయంతి, డీసీఎం ప్రసాద్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

లీకేజీ నీటికి అడ్డుకట్ట


లీకేజీ నీటి మళ్లింపు చేపట్టిన సర్పంచ్ పాండురంగన్న

సాక్షి ఎఫెక్ట్

సి.బెళగల్: మండల కేంద్రంలో పంట కాలువ (పెద్ద కాలువ) లీకేజీ నీరు ప్రధాన రోడ్డుపై పారుతూ వాహనదారులు, ప్రజలు పడుతున్న అవస్థలపై గ్రామ సర్పంచ్ పాండురంగన్న స్పందించారు. ఈ సమస్యపై 'సాక్షి' దినపత్రికలో సోమవారం పంట కాలువ లీకేజీ శీర్షికతో కథనం వెలువడింది. దీనికి స్పందించిన సర్పంచ్ మంగళవారం పారిశుద్ధ్య కూలీలతో లీకేజీ నీరు ప్రధాన రోడ్డుపైకి వెళ్లకుండా మురుగు కాలువలోకి మళ్లింపు పనులను చేపట్టారు. అయితే సంబంధిత అధికారులు స్పందించి, కాలువ లీకేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయొద్దు

కర్నూలు(రూరల్): పని ఒత్తిడితో ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయవద్దని వైద్యులు సూచించారు. కర్నూలు రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో.. గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కె.జి.గంగాధర రెడ్డి ఆధ్వర్యంలో సుశీల నేత్రాలయ, మెడికవర్ హాస్పిటళ్ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆర్డీఓ కిడారి సందీప్‌కుమార్ మాట్లాడుతూ.. రెవెన్యూ ఉద్యోగులు, వారి కుటుంబీకులకు అనారోగ్య సమస్యలు ఉంటే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, రూరల్ తహసీల్దారు టీ.వీ.రమేష్‌బాబు మాట్లాడారు. శిబిరంలో దాదాపు 200 మందికి బీపీ, షుగర్, నేత్రాలు, దంతాలు, గుండెకు సంబంధించి వైద్య పరీక్షలు చేశారు. డాక్టర్ సుధాకర్, ఏపీ రెవెన్యూ ఉద్యోగుల సంఘం ప్రెసిడెంటు వి.రామంజనేయులు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

జీజీ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

సి.బెళగల్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న గ్లోబల్ జీనియస్ ప్రైవేట్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఉదయ్‌కుమార్, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమైఖ్య జిల్లా అధ్యక్షుడు శేఖర్‌నాయుడు తమ కార్యవర్గ సభ్యులతో కలిసి పాఠశాలకు చేరుకుని అక్కడి స్థితిగతులను పరిశీలించారు. అనుమతి లేకుండ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ అంటూ వందల మంది విద్యార్థులను పాఠశాలలో చేర్చుకున్నట్లు గుర్తించారు. గదుల నిర్మాణం పూర్తి కాలేదని, విద్యార్థులకు సౌకర్యాలు లేవని, అధిక ఫీజులు వసూలు చేస్తున్నట్లు గుర్తించి అక్కడే ధర్నా చేపట్టారు. పాఠశాల నిర్వహనపై జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

విద్యాశాఖ అధికారుల తనిఖీలు

విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నుంచి ఫిర్యాదులు రావడంతో అధికారుల బృందం మంగళవారం గ్లోబల్ జీనియస్ స్కూల్‌లో తనిఖీలు చేట్టింది. ఆదోని మున్సిపల్ హైస్కూల్ హెచ్‌ఎం సిద్దిక్, కడివెల్లా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఈరన్న బృంద సభ్యులు పాఠశాల చేరుకుని తనిఖీలు నిర్వహించారు. పాఠశాల అనుమతులు, విద్యార్థుల హాజరు, ఆన్‌లైన్ వివరాల నమోదు, రిజిస్టర్లు, ఉపాధ్యాయుల అర్హతలు, వసతులు, సౌకర్యాలు, ఫీజుల వివరాలు, తదితర అంశాలను తనిఖీ చేసి వివరాలు నమోదు చేసుకున్నారు. తనిఖీ నివేదికను జిల్లా అధికారులకు సమర్పిస్తామని వెల్లడించారు.


నినాదాలు చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు